14CTR1:14CTR1.qxd 8/13/2026 11:19 PM Page 1



తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## కాంతులీనుతున్న తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా త్రివర్ణ విద్యుత్ కాంతులతో తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం

కె ఆర్ కిషోర్, ఫోటోగ్రాఫర్ తిరుపతి

## వందమీటర్ల త్రివర్ణ పతాకంతో జాతీయ భావం ప్రదర్శన

తిరుపతి, ఆగస్టు 13 ప్రభాతవార్త:



హర్‌ఘర్‌తిరంగా" కార్యక్రమాల్లో వందమీటర్ల త్రివర్ణ పతాకంతో తిరుపతిలో భారీ ర్యాలీ నిర్వహించారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో గురువారం వంద మీటర్ల పొడవైన జాతీయ పతాక ర్యాలీని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ బ్యూరో సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ర్యాలీలో ఉత్సాహంతో పాల్గొని దేశభక్తిని, జాతీయ సమైక్యతను, దేశం పట్ల తమ బాధ్యతను చాటుకున్నారు. ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమా, రిజిస్ట్రార్ ఆచార్య ఉష, విశ్వవిద్యాలయ డీన్లు ఆచార్య సుధ, ఆచార్య విజయలక్షి ్మ, డాక్టర్ గంగాభవాని, ఇతర డీన్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నోటీసుల పంపిణీ, విచారణలపై ప్రత్యేక దృష్టి..

### జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్..



తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 13 ప్రభాతవార్త :

సర్-2026లో నోటీసుల జారీ, పంపిణీ, విచారణలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఆదేశించారు. గురువారం ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ-2026 (సర్-2026) ప్రక్రియ పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులతో కలిసి పాల్గొన్నారూ. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ సర్-2026లో ప్రస్తుతం ఈఆర్వోల ద్వారా నోటీసులు జారీ చేసే అత్యంత కీలక దశలో ఉన్నామని పేర్కొన్నారు. ప్రధానంగా నో మ్యాపింగ్ కేసులు, లాజికల్ డిస్క్రిపెన్సీల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశాలకు సంబంధించి ఈఆర్వోలులు, సాంకేతిక సిబ్బందికి శిక్షణ, షెడ్యూలింగ్ తదితర ప్రక్రియలను పూర్తి చేసినట్లు తెలిపారు. నోటీసుల ప్రచురణ సమయంలో డీఈవోలు, ఈ ఆర్వోలకు సాఫ్ట్ కాపీలు అందించడంతో పాటు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు హార్డ్ కాపీలు అందజేయాలని సూచించారు. వెబ్‌సైట్, పోలింగ్ స్టేషన్లు, ఈఆర్వోనిళివి, ఏ ఈ ఆర్ వో కార్యాలయాలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో జాబితాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో తొలగించిన ఓటర్ల జాబితా ను అదే పోలింగ్ స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా ప్రచురించాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ వారీగా నోటీసులు, హార్డ్ కాపీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. బి ఎల్ ఓ, బి ఎల్ ఏ సమావేశాల మినిట్స్‌లో పెండింగ్ ఉన్న వివరాలను వెంటనే బి ఎల్ ఓ యాప్‌లో అప్‌లోడ్ చేసి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా తిరుపతి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న మినిట్స్‌ను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 44,10,769 నోటీసులు జారీ చేయాల్సి ఉండగా, 80,992 నోటీసులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మార్కాపురం, నెల్లూరు, విశాఖపట్నం, కృష్ణా, సత్యసాయి, బాపట్ల జిల్లాల్లో నోటీసుల జారీ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఎర్రగొండపాలెం, నెల్లూరు సిటీ, ఉదయగిరి, కావలి నియోజకవర్గాల్లో నోటీసుల పెండింగ్ ఎక్కువగా ఉన్నందున సంబంధిత ఈ ఆర్వోలకు ప్రత్యేక మార్గదర్శకత్వం ఇవ్వాలని ఆదేశించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సుమారు 4,01,000 నోటీసులు జారీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 76,000 నోటీసులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన నోటీసులను కూడా రాబోయే రోజుల్లో వేగవంతంగా పంపిణీ చేసి ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు. విచారణలకు సంబంధించి రైల్వే కోడూరు నియోజకవర్గంలో సెప్టెంబర్ 21 నుంచి 28వ తేదీ మధ్య కొన్ని విచారణలు షెడ్యూల్ అయ్యాయని తెలిపారు. ఈ మేరకు ఈ ఆర్ వో స్థాయిలో తగిన మార్గదర్శకాలు జారీ చేస్తామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తిరుపతి మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శారదాదేవి,. తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్లు భరత్ నాయక్, నాగార్జున, డీఆర్‌డీఏ పీడీ శోభన్ బాబు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

తిరుపతి విద్య, ఆగస్టు 13 ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ తిరుపతి సెంట్రల్ మండలం ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగా జాతీయ జెండా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఇందిరా మైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీ కొర్లగుంట మీదుగా నారాయణ స్కూల్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో సుమారు 300 మంది పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు. వందే మాతరం, భారత్ మాతాకీ జై నినాదాలతో తిరుపతి నగరం మార్మోగింది. ఈ సందర్భంగా బీజేపీ సెంట్రల్ మండలం జనరల్ సెక్రెటరీ మద్దేరి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల్లో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మనకంటే దేశమే ముందు అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని, దేశం బాగుంటేనే ప్రజలందరూ బాగుంటారని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే దేశం పట్ల గౌరవం, బాధ్యత కలిగి ఉండేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో యువత, విద్యార్థుల పాత్ర కీలకమని తెలిపారు. ర్యాలీలో విద్యార్థులు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు, తిరుపతి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష రామకృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్, గంగమ్మ గుడి బోర్డు సభ్యుడు చంద్రశేఖర్, విజయ్ కుమార్ రెడ్డి, దీపక్ యాదవ్, సురేష్ నాయక్, లక్షీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ర్యాలీకి సహకరించిన నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బందికి మద్దేరి కరుణాకర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా యువత, విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యం : ఎమ్మెల్యే



సూళ్లూరుపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నెల వల విజయశ్రీ అన్నారు. గురువారం స్థానిక వీఎస్ఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సిడప్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో ఆమె పాల్గొన్నారు. యువత తమ కెరీర్ అభివృద్ధికి ఉద్యోగ మేళాను తొలి అడుగు భావించి, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగ అవకాశాల కోసంఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రముఖ కంపెనీలను నియోజకవర్గాన్ని తీసుకొచ్చి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గంలో ఉద్యోగ మేళాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఈ ప్రక్రియలో భాగంగా 2026 అక్టోబర్ 22న 30 కంపెనీలతో మరో భారీ ఉద్యోగం మేళా నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ మేళాలో 15 ప్రముఖ కంపెనీలు పాల్గొనగా, వివిధ ఉద్యోగాల కోసం 209 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 86 మంది ఉద్యోగులకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సి ఎస్ చైర్మన్ ఏజీ కిషోర్, శ్రీ చెంగాళమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, పచ్చ మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత

### వేధింపులు, ఈవ్‌టీజింగ్‌పై ఉక్కుపాదం : జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

### "వార్త" ప్రభావం!



తిరుపతి/తిరుపతిక్రైమ్, ఆగస్టు 13ప్రభాతవార్త:

విద్యాకేంద్రం తిరుపతిలో యువ తులు, బాలికల భద్రతపై పోలీస్‌శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఎక్కడైనా వేధింపులు, ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలు చోటుచేసుకుంటే ఉక్కుపాదం మోపుతామని తిరు పతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు స్పష్టం చేశారు. తిరుపతి నగరంలోని అన్ని ముఖ్యకూడళ్లలో, విద్యాసంస్థలు, వర్కింగ్ హాస్టళ్ళు ప్రాంతాల్లో ఆకతాయిలు, పోకిరీల భరతం పట్టేందుకు శక్తిటీమ్ పోలీసులతో ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. బుధవారం "వార్త"దినపత్రికలో వెలువడిన తిరుపతిలో కొరవడిన భద్రత అనే శీర్షికపై జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తీవ్రంగా స్పందించారు. ఈ విషయంపై గురువారం ఉదయం తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో అదనపు ఎస్పీలు శ్రీనివాసులు, రవిమనోహరచారి, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం, కరస్పాం డెంట్‌లు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కీలక సమావేశం నిర్వహించారు. యువతు లు, విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని విద్యాసంస్థల్లో వేధింపులు, ఈవ్‌టీజింగ్ వంటి ఘట నలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రతతో బాటు బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎస్పీ సుబ్బరాయుడు నిర్ధేశం చేశారు. విద్యార్థినులకు మహిళా భద్రత, స్వీయ రక్షణ, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విద్యాసంస్థల పరిసరాల్లో మహిళలు, బాలికల భద్రత కోసం శక్తి టీమ్స్ ద్వారా నిరంతర నిఘా, అవగాహన కార్యక్రమాలు చేపడతామ న్నారు. విద్యార్థినులు మహిళలు ఎలాంటి వేధింపులు, అసౌకర్యం ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించేలా ప్రోత్సహించాలని, వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. "విద్యార్థుల భద్రత ఒక్క పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, పోలీసులు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే మన పిల్లలకు సురక్షి తమైన వాతావరణాన్ని కల్పించగలం" అని అన్నారు. సామాజిక మాధ్యమం వినియోగంపై తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల జీవితాల్లో భాగమవుతున్నాయని, సాంకేతికత అభివృద్ధి కోసం ఉపయోగపడాల్సిన సాధనాలు దుర్వినియోగం అయితే పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. తల్లిదండ్రులు తమ బిజీ జీవితాల్లో పిల్లలకు తగినంత సమయం కేటాయించలేకపోతున్న పరిస్థితుల్లో, పిల్లలు సోషల్ మీడియాలో చూసే కం టెంట్‌పై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిఘా ఉంచాలని సూచించారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన. గంజాయి, మత్తు పదార్థాలు వాటి వల్ల కలిగే అన ర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాల ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద పోలీస్ శాఖ ఈగల్ శాఖ సూచనలు అత్యవసర సంప్రదింపు వివరాలతో కూడిన అవగాహన బ్యానర్లు ఏర్పాటు చేయాలని, పోలీసు శాఖతో నిరంతరం

## ఎవ్వరికి సమాచారం ఇవ్వరు!!

### ఇదీ తిరుచానూరు పోలీసుల తీరు

తిరుపతి క్రైమ్, ఆగస్టు 13 ప్రభాతవార్త:



బుధవారం తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్ఐసి ట్రైనింగ్ సమీపాన వలస కూలి అయిన స్వామీట్ దర్శన్(20) భవనం పై అంతస్తులలో నిద్రిస్తుండగా ఉదయం చూడగానే భవనంపై నుండి కింద పడి మృతి చెందాడు. అనంతరం మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు. మృతుని మామ ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మరొక ఘటనలో తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేదాంతపురంలో మోతాదుకు మించి మందులు వేసుకోవడంతో మంగ 38 మృతి చెందారు. ఈ రెండు సంఘటనలు బుధవారం జరగగా ఈ ఘటనలు గురువారం మాత్రమే పాత్రికేయులలో ఒకరిద్దరికి మాత్రమే పరోక్షంగా సమాచారం అందింది. ఇటువంటి ఘటనలే కాకుండా గతంలో జరిగిన అనేక అంశాలలో పాత్రికేయులకు సమాచారం అందించకపోవడంలో ఆంతర్యము ఏముందో తిరుచానూరు పోలీసులకే తెలియాలి. ఇకనైనా తిరుచానూరు పోలీసులు ఆ స్టేషన్ పరిధిలోని ఘటనలను పారదర్శకంగా మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.



నారాయణవనంలో వాహనంపై భక్తులు శరీరానికి ముళ్లుగుచ్చుకోని వ్రేలాడుతున్న దృశ్యం

## శరీరానికి ముళ్లుగుచ్చుకోని భక్తులను ఆకట్టుకున్న విన్యాసాలు

నారాయణవనం, ఆగస్టు 13 ప్రభాతవార్త :

మండల కేంద్ర ంలోని నారాయణవనంలో వెలసిన ద్రౌపతీదేవి సమేత ధర్మరాజులస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవరోజు గురువారం ఉదయం స్థానికంగా మొక్కుబడి కలిగిన భక్తులు శరీరం వెనుకవైపు ముళ్ల గుచ్చుకోని జెసిబి, లారీలు, ట్రాక్టర్, ఆటోలను లాగడం, వ్రేలాడడం భక్తులను మరింతంగా ఆకట్టుకుంది. ప్రతిఏడాది వన్నిరెడ్డి కులానికి చెందిన యువకులు మొక్కుబడితో ఈ విన్యాసాలను చేయడం ఆనవాయితీగా వస్తున్నది. సాయంత్రం అమ్మవారు, ధర్మరాజులస్వామివారిని శఠగోప వాహనంపై అధిరోహించి గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు వన్నిరెడ్డి కులస్తుల పెద్దల ఆద్వర్యంలో భారీపూలమాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. అమ్మవారిని, స్వామివారిని పుష్పాలతో సుమనోహరంగా అలంకరించిన తర్వాత పురవీధుల్లో మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భాణసంచావేడుకల నడుమ ఘనంగా ఊరేగించారు. భక్తులు అడుగడుగునా టెంకాహారుతులు సమర్పించుకున్నారు. అంతకుముందు ఉదయం సముదాయం గ్రామంలో స్వామి, అమ్మవారిని ఊరేగించారు. భక్తులు హారతులు పట్టారు.

### నెలాఖరులోపు

## నోటీసుల డెలవరీ పూర్తి

### - రోజు లక్ష్యాలు నిర్ధేశించుకుని ఫార్మ్-6, 8ల పరిష్కారం

### - కలెక్టర్ సుమిత్‌కుమార్



చిత్తూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త:

ఎస్ఆర్ఐ ప్రక్రియలో భాగంగా ఈ నెల 31వ తేదీలోపు నోటీసుల డెలవరీ పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. అమరావతి నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ గురువారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ సుమిత్‌కుమార్, డిఆర్ఓ మోహన్‌కుమార్, ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ మ్యాపింగ్ కాని ఓటర్లకు, మ్యాపింగ్‌లో వ్యత్యాసాలు వున్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని, జారీ చేసిన నోటీసులను ఓటర్లకు అందజేయాలన్నారు. ఎస్ఐఆర్-2026కు సంబంధించి నిర్వహించిన విచారణల పరిష్కారం, క్లైములు, అభ్యంతరాలను పరిష్కరించాలన్నారు. అలాగే బిఎల్‌ఓలతో బుక్ ఎ కాల్ ద్వారా వచ్చిన అభ్యర్థనల పెండెన్సీ, ఎన్‌జిఎస్‌పిలో అందిన ఇతర ఫిర్యాదుల పరిష్కారం, ఎస్ఐఆర్-2026 కింద దాఖలైన క్లైములు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అ ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ 18-19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లను ఓటర్లుగా నమోదు చేసుకునేలా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించుచున్నామన్నారు. దీని కోసం కళాశాలలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి యువ ఓటర్ల నమోదును చేపట్టాలని సంబంధిత అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో 1,34,312 మందికి నోటీసులు ఇవ్వాల్సి వుండగా ఇప్పటి వరకు 1,34,306 నోటీసులు జనరేట్ చేయడం జరిగింద న్నారు. మొత్తం నోటీసులను ఈ నెలాఖరులోపు డెలవరీ చేస్తామని వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగడుగునా భక్తుల నిలువు దోపిడీ!

### పూజలకు పనికిరాని... సామగ్రి అంటకట్టడం మొదలు...

(శ్రీకాళహస్తి- ప్రభాతవార్త)

శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో రక రకాల వ్యాపారాలతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల్ని నిలువుదోపిడికి గురి చేస్తున్నారు. భక్తులు బస్సు దిగినప్పటి నుంచి లాడ్జిల బ్రోకర్లు దేవస్థానం గదులని చెప్పి మభ్యపెట్టి గదులు అంటకడుతున్నారు. కొందరు దళారులు ప్రత్యేక దర్శనం అంటూ కాంటాక్టు చేసుకొని కంచుగడప వద్ద వదలి పెట్టి తమ జేబులు నింపుకుంటున్నారు. ఇక భక్తి భావంతో ఆలయానికి బయలు దేరిన భక్తులకు దారిలో ఎన్నో చేదు అనుభవాలు. పూలు, పత్రి అంటూ నాలుగు గరికలు, రెండు పూలు వేసి రూ.200 నుంచి 400 వసూలు చేసుకునే వ్యాపారులు దారికి అడ్డంగా నిలబడి కట్టబెడుతున్నారు. అ యితే ఈ సామగ్రి ఏ మాత్రం పూజలకు అనుమతించరు. మరి కొందరు పసుపు దారాలు, ఎర్రదారాలు అంటగట్టి వందలు వసూలు చేసుకుంటున్నారు. ఇంకొందరు పాదరక్షలు ఉచితంగా భద్రపరుస్తామని పూజా సామగ్రి తీసుకోవాలంటే మభ్యపెడుతున్నారు.

#### సంప్రదాయ దుస్తుల కొత్త ట్రెండ్:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో అంతరాలయ దర్శనం, అలాగే అభిషేకాలకు పంచెలు ధరించాలనేనిబంధన ఉంది. అయితే తేరు వీధిలో విచ్చల విడిగా దుకాణం దారులు రూ.100 కూడా విలువ చేయని పంచెలను రూ.300 లేదా 400లకు కట్టబెడుతున్నారు. అంతేకాక వాటితో పాటు టవళ్ళు, కండువాలను కట్టబెడుతూ తమ పబ్బం గడుపుకుంటూ భక్తుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఒక అడుగు ముందుకువేసి రాహుకేతుదోష నివారణ పూజలకు తప్పని సరిగా పంచెలంటూ మభ్యపెడుతూ అంటగడుతున్నారు. అయితే రాహుకేతుదోష నివారణ పూజలకు పంచెలు తప్పని సరి కాదనే విషయాన్ని ప్రచారం చేయటంలో దేవస్థానం విఫలమైందని చెప్పవచ్చు. ఈ కొత్త ట్రెండ్‌తో గుమ్మానికి ఒక దుకాణం వెలుస్తుంది. బాధలతో వచ్చిన భక్తులు పుణ్యక్షేత్రంలో ఎవరు ఏమి చెబితే అదే కరెక్టు అంటూ తీరా పూజలకు వెళ్ళిన తరువాత అవసరం లేదని తెలుసుకొని లబోదిబో అంటున్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే వ్యాపారాలతో ఇదేమి దివ్యక్షేత్రం అంటూ నొచ్చుకుంటున్నారు. శివాలయంలో దీపం వెలిగించాలనే భావం భక్తుల్లో ఉంటుంది. అలాంటి మనోభావాలకు సంబంధించి చెక్‌పెట్టిన ఆలయ పాలకులు, అధికారులు అవసరం లేని పూజా సామగ్రిని, పంచెలను, వస్త్రాలను అంటగడుతున్న వ్యాపారులను ఎందుకు కట్టడి చేయలేక పోతున్నారు. ఇందులో నిత్యం పర్యవేక్షిస్తున్న సెక్యూరిటికి ఏదైనా వాటాలున్నాయా? అనే విమర్శలు చోటు చేసుకున్నాయి. వచ్చిన భక్తులు సంతోషంగా తిరిగి వెళ్ళాలి కానీ ఎందుకొచ్చామా? అని బాధ పడుతున్నారు.



గుట్టలుగా పంచెల విక్రయాలు

#### దేవస్థానం నిర్లక్ష్యం:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు పంచెలు అవసరం లేదనే విషయాన్ని భక్తులకు తెలియజేయాలి. అయితే అధికారులు ఎంత ఆదాయం వస్తుంది? ఎవరి వాటాలెంత? ఈ రోజు ఆదాయమెంత అనే దిశగా ఆలోచించటం తప్ప ఆ పూజలకు వచ్చే భక్తులు ఎలా దోపిడికి గురౌతున్నారో పట్టించుకోవటం లేదు. ఒక్క అంతరాలయ దర్శనానికి మాత్రమే సంప్రదాయ దుస్తులనే అంశం స్పష్టంగా తెలియజేయటంలో దేవస్థానం వైఫల్యం స్పష్టంగా ఉంది. ఇప్పటికైనా దేవస్థానం భక్తుల వైపు నుంచి ఆలోచించాల్సి ఉంది.

14 CTR 5:14 CTR 5.qxd 8/13/2026 11:17 PM Page 1



# తిరుపతి డివిజన్

## ఘనంగా ఆండాల్ అమ్మవారి తిరువాడిపుర ఉత్సవం



నారాయణవనం, ఆగస్టు 13 (ప్రభాతవార్త)

ఆడి నెలలో జరిగే ఆండాల్ అమ్మవారి తిరువాడిపుర ఉత్సవాలు గురువారం తొమ్మిదవ రోజు ఘనంగా జరిగింది. నారాయణవనం మేజర్ పంచాయతీలో వెలసిన టిటిడి ఆలయం పద్మావతీదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరుని ఆలయంలో గురువారం సాయంత్రం అమ్మవారిని తిరుచ్చివాహనంపై అధిరోహించి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు టెంకాయహారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. భక్తులకు ప్రసాదాలను అందించారు.

## సింగిరికోన నుంచి ఎర్రచందనం, గంజాయి అక్రమ రవాణా..!

**విచ్చల విడిగా సారాయి, బెల్టుషాపుల నిర్వాహం, మండల మీట్‌లో జడ్పీటీసీ సుమన్ ఆగ్రహం**



**నారాయణవనం, ఆగస్టు 13 (ప్రభాతవార్త) :** మండలంలోని వెంకటకృష్ణాపాలెం పంచాయతీ సింగిరికోన అటవీ ప్రాంతం నుంచి ప్రతి రోజు రాత్రి ఎర్రచందనం, గంజాయి రవాణా జరుగుతుందని, దీనిపై సంబంధిత అధికారులకు సమాచారం వున్నా పట్టించుకోకపోవడం పద్ధతికాదని జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్, స్థానిక జడ్పీటీసీ కోనేటి సుమన్‌కుమార్ మండిపడ్డారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఉదయం 10.30గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి పి దివాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అటవీశాఖ సిబ్బంది వివరిస్తున్న సమయంలో జడ్పీటీసీ కోనేటి సుమన్‌కుమార్ మాట్లాడుతూ సింగిరికోన నుంచి ప్రతి రోజు అక్రమంగా ఎర్రచందనం, గంజాయి రవాణా చేస్తున్నట్లు సమాచారం వున్నప్పటికీ పట్టించుకోకపోవడం నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నట్లు మండిపడ్డారు. అక్రమ రవాణా గురించి పోలీసులకు, అటవీశాఖ, ఎక్సైజ్‌శాఖ అధికారులకు తెలిసినప్పటికి చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే కాలేజీ, స్కూల్స్, టీ అంగళ్లో గంజాయి విక్రయం జోరుగా సాగుతుందన్నారు. దీనిపై సంబంధిత అధికారులకు సమాచారం వున్న వారి నుంచి వచ్చే కమీషన్‌తో పట్టించుకోవడం లేదనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తోందన్నారు. ఇకపోతే నారాయణవనం బ్రాందీ షాపుల వద్ద వున్న కూల్‌డ్రింక్స్ షాపులో 24గంటలు మద్యం దొరుకుతున్నట్లు, బాటిళ్లపై రాత్రి 10 దాటితే 50 పెంచి అమ్ముతున్నా పట్టించుకోవడ లేదని ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ హెచ్ రవిపై మండిపడ్డారు. 24 గంటలు మద్యం అమ్మమని ప్రభుత్వం ఏమైనా ఆదేశాలు ఇచ్చారా?అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇకపోతే గ్రామాల్లో తాగునీటి సమస్య, మురికికాలువల శుభ్రం, వీధిదీపాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అరుణ, తహశీల్దార్ భార్గవి, ఎంఇఒ కోదండనాయుడు, ఎపిఎంసుకన్య, ఎపిఎంరంజయులురెడ్డి,సిబ్బంది అందరు పాల్గొన్నారు.

## పుత్తూరు రైల్వే ప్రాంగణంలో

**గుర్తు తెలియని మృతదేహం లభ్యం**



పుత్తూరురూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం రైల్వే పోర్టుకో ఏరియాలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వయసు సుమారు 30 నుంచి 40 ఏళ్ళ మధ్య ఉంటుందన్నారు. మృతుడు నీలిరంగు చొక్కాపై తెల్లరంగు గీతల డిజైన్ కలిగిన షర్టు, కాఫీ రంగు ఫ్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి ఫోటోను పరిశీలించి, ఈ వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే తమను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## రాస్ మహిళా జ్యోతి సంస్థ కార్యవర్గ సమావేశం

రేణిగుంట, ఆగస్టు 13 ప్రభాతవార్త



రేణిగుంట మండలం కరకంబాడి పంచాయితీ ఇందిరానగర్ రాస్ ఆఫీస్ నందు గురువారం రాస్ జనరల్ సెక్రెటరీ వెంకటరత్నం పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు పర్యవేక్షణలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. మహిళ సభ్యులందరికీ పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు. ప్రార్థన అనంతరం సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశానికి ట్రస్టీ మెంబర్స్ మస్తానమ్మ, నిత్య సుధ, సుజాత క్లస్టర్ లీడర్లు హాజరయ్యారు. సంఘాల పనితీరు, సంఘాల అభివృద్ధి తదితర ముఖ్యమైన విషయాల పై కూలంకుషంగా చర్చించారు. అంగన్వాడి కార్యాలయాలకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాలని రాస్ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి చేశారు. రాస్ ఆధ్వర్యంలో హెల్త్ సెంటర్, వెటర్నరీ సేవల అభివృద్ధిపై విశదీకరించారు. భవిష్యత్తులో సంఘాల సభ్యులని పెంచుకోవడం ప్రధానమన్నారు. ఆసుపత్రి సదుపాయాలను అభివృద్ధి చేసుకోవడం, వెటర్నరీ క్యాంపు ఎక్కువగా నిర్వహించడం పిల్లల దత్తత కార్యక్రమాలను పెంచడం,రాస్ చేపట్టే వివిధ సేవలలో జె ఎస్ ఎస్ టైలరింగ్ శిక్షణ, ఆర్య వర్క్, బ్యూటీషియన్, జ్యూట్ బ్యాగ్స్ తదితర ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సభ్యులకు చేయూతగా రాస్ సంస్థ ఎప్పుడు ముందుంటుందని ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి, అన్బలగన్, రామానుజులు, రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ గంగమ్మ తల్లిజాతరను పండుగలా జరుపుకుందాం

**జాతరలో అల్లర్లు సృష్టిస్తే చర్యలు కఠినంగా చర్యలు : డీఎస్పీ**

రేణిగుంట ఆగస్టు 13 ప్రభాతవార్త



అమ్మలు గన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం రేణిగుంట శ్రీ గంగమ్మ తల్లి జాతర ఆగస్టు నెల 17వ తేదీ ప్రారంభమవుతున్న నేపథ్యంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సర్వజన సమావేశం గురువారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. సమావేశానికి తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో రవిచంద్ర, డీఎస్పీ శ్రీనివాసరావు, అర్బన్ సీఐ జయచంద్ర, అర్బన్ ఎస్సై శ్రీనివాసులు, రేణిగుంట పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ బాబు, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ డి పుష్పనాదం, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ చైర్మన్, శాశ్వత ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశం ఉద్దేశించి డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ చిత్తూరు నెల్లూరు తిరుపతి జిల్లాలలో జరిగే జాతరలలో రేణిగుంట శ్రీ గంగమ్మ తల్లి జాతర విశిష్ట స్థానం ఉందన్నారు. జాతరను ప్రశాంతంగా శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జాతరలో ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా వాహనాలను నిర్దిష్ట మార్గాల్లో ప్రయాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిరు వ్యాపారులు, ఆటో కారు టాక్సీ డ్రైవర్లు, వ్యాపారస్తులు జాతరకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తిరుపతి నుండి వచ్చే వాహనాలను వార్త కార్యాలయ క్రాస్ వద్ద, శ్రీకాళహస్తి కడప వైపు నుండి వచ్చే వాహనాలను రమణ విలాస్ సర్కిల్ నుండి దారి మరల్చు తున్నట్లు తెలిపారు. జాతర శాంతియుతంగా జరగడం కోసం రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు తో పాటు ప్రత్యేక పోలీసు బలగాలను రప్పిస్తున్నామని తెలిపారు. జాతర నందు ఎలాంటి గొడవలు, ఆకతాయిలా అల్లరలు, దొంగతనాలు జరగకుండా జిల్లా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అభ్యర్థించి డ్రోన్ కెమెరాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో చిరు వ్యాపారులు, పెద్ద వ్యాపారులు, అన్ని ఆటో, టాక్సీ డ్రైవర్ వర్కర్ల యూనియన్ల నాయకులు సభ్యులు పుర ప్రముఖులతోపాటు టిడిపి యువ నాయకులు ఎంజీ రెడ్డి, కమిటీ సభ్యులు జ్యోతి నారాయణ, వి ఆర్ రావణన్, సదాశివరెడ్డి, కన్నన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## శ్రీధర్ వర్మను అభినందించిన

**బిజెపి నాయకులు**



**తిరుపతి,ఆగస్టు 13ప్రభాతవార్త:** టిటిడి ఎస్వీబిసి చైర్మన్‌గా నియమితులైన శ్రీధర్ వర్మను బిజెపీ సీనియర్ నాయకుడు గుండాల గోపీనాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు తిరుపతి నగరంలోని తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీధర్ వర్మ చేసిన కృషికి తగిన గుర్తింపు లభించిందని అన్నారు. చిన్ననాటి నుంచే తెలుగుదేశం పార్టీని నమ్ముకుని కార్యకర్తగా, నాయకుడిగా పార్టీ బలోపేతానికి శ్రీధర్ వర్మ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలు, అంకితభావాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంకటేశ్వర భక్తి ఛానల్ చైర్మన్‌గా అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, టిడిపి నాయకులు చిత్రపు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం

***విజయపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త:*** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రఅభివృద్ధి, ప్రజా సంక్షేమం జరుగుతోందని మాజీ ఎంపీపీ వేణుగోపాల్ నాయుడు పేర్కొన్నారు. రెండేళ్ళ పాలనలో నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలపై గురువారం మండలంలోని కేవీ పురం గ్రామంలో పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు, సింగిల్‌విండో డైరెక్టర్ వరదరాజులు, స్థానికనాయకులు మధు నాయుడు, జీవరత్నం నాయుడు, కపిల్, బాబు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృత్యువు కుటుంబానికి 40 లక్షలు పరిహారం : సీపీఎం

సత్యవేడు, ఆగస్టు 13 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా సత్యవేడు మండల పరిధిలోని శ్రీసిటీ డీపీ చాక్లెట్ పరిశ్రమలో మరణించిన సునీల్ కుటుంబానికి కార్మిక సంఘాల పోరాటంలో 40 లక్షలు పరిహారంకి అంగీకారం తెలిపిన యాజమాన్యం డీపీ చాక్లెట్ తయారీ కంపెనీలో బుధవారం ప్రమాదవశాత్తు మరణించిన బుచ్చినాయుడు కండ్రిగ మండలం వెస్ట్ వరత్తూరు గ్రామానికి చెందిన సునీల్ కుటుంబానికి 50 లక్షలు పరిహారం చెల్లించాలని కార్మిక సంఘాలు సీఐటీయూ,ఏఐటీయూసీ,సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. గురువారం సునీల్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు సమక్షంలో కార్మిక సంఘాలు, నాయకులు మెలుగు రమేష్ అంబాకం చిన్నిరాజ్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్, సత్యవేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళి, వైసీపీ నాయకులు సామర్ల హరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు ఆధ్వర్యంలో యాజమాన్యంతో చర్చలు జరిపి 40 లక్షలు కుటుంబానికి పరిహారం ఇచ్చే విధంగా ఒప్పందం కుదిరినట్లు నాయకులు జనార్ధన్, రమేష్‌లు తెలిపారు. పరిహారాన్ని మృతుడి మైనర్ పిల్లల పేరుతో బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ వేయడానికి ఫ్యాక్టరీ యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. ఇది కాకుండా ప్రమాద బీమా, పీఎఫ్, ఇతర ఇన్సూరెన్స్ లాంటి ప్రయోజనాలు కూడా అదనంగా కుటుంబ సభ్యులకు వర్తిస్తాయని యాజమాన్యం తెలిపింది. డీపీ చాక్లెట్ పరిశ్రమ వద్ద గ్రామస్తులు పెద్ద సంఖ్యలో గుమి కూడడం వల్ల ముందస్తు చర్యలో భాగంగా సత్యవేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళి, బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్యపాళెం, సత్యవేడు, నాగలాపురం, మండలాల సబ్ ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్ళతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చినాయుడు కండ్రిగ సీపీఎం నాయకులు నలుగురి రమణయ్య, బాల గురవయ్య, ధనంజయులు, వరదయ్యపాలెం మండలం సీపీఎంనాయకులుసుబ్బయ్య,రమణయ్య,సత్యవేడుసీపీఎంనాయకులుకృష్ణయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**విజయపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త:**



మండలంలోని శ్రీహరిపురం గ్రామ రెవెన్యూ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటుకు గురువారం తహసీల్దార్ముని శైలజతో పాటు రెవెన్యూ సిబ్బంది, టెలికాం అధికారులు, స్థానిక నాయకులు స్థలాన్ని పరిశీలించారు. శ్రీహరిపురం, మల్లారెడ్డి కండ్రిగ, నారపరాజు కండ్రిగ గ్రామాలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, యువత, మండల అధికారులు, వైద్య సిబ్బంది, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ సిగ్నల్స్ సమస్య వల్ల పలు ఇబ్బందులు పడుతున్నామని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత బీఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులకు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రమంత్రి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిసింది. ఆ మేరకు గురువారం మండల రెవెన్యూ టెలికాం అధికారులు, స్థానిక నాయకులు స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, సమరసింహారెడ్డి, రమణయ్య యాదవ్, జయరామరాజు, ఎంఆర్ఐ కొండయ్య, మండల సర్వేయర్ శేఖర్ తదితరులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం

విజయపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రఅభివృద్ధి, ప్రజా సంక్షేమం జరుగుతోందని మాజీ ఎంపీపీ వేణుగోపాల్ నాయుడు పేర్కొన్నారు. రెండేళ్ళ పాలనలో నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలపై గురువారం మండలంలోని కేవీ పురం గ్రామంలో పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు, సింగిల్‌విండో డైరెక్టర్ వరదరాజులు, స్థానికనాయకులు మధు నాయుడు, జీవరత్నం నాయుడు, కపిల్, బాబు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అవయవ దానం ప్రాణదానంతో సమానం

**డాక్టర్ వరప్రసాద్ గౌరీనేని**

రేణిగుంట ఆగస్టు 13 ప్రభాతవార్త



అవయవ దానం చేయడం వల్ల మరో వ్యక్తికి ప్రాణదానం చేయడమేనని అమర ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ గౌరీనేని అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి అమర ఆసుపత్రి నందు గురువారం ప్రపంచ అవయవ దాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ గౌరీనేని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అవయవ దానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక అవయవ దాత మరణానంతరం ఎనిమిది మంది కి అవయవ దానం చేసి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందన్నారు. అవయవ దానం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడమే కాక ఇతరులకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గుండె, కళ్ళు తప్ప మిగిలిన అవయవాలు ఉదాహరణకు కిడ్నీ, లివర్, లాంటివి బ్రతికి ఉండగానే దానం చేయవచ్చని అన్నారు. ఒక కిడ్నీ తో కూడా మానవుడు ఆరోగ్యవంతంగా జీవించవచ్చని తెలిపారు. లివర్ లోని ఒక చిన్న భాగాన్ని దానం చేయడం వల్ల మరో వ్యక్తిని బ్రతికించడమే కాకుండా దానం చేసిన వారికి ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడవని లివర్ తిరిగి యధావిదంగా మారుతుందని తెలిపారు. అమర ఆసుపత్రి బ్రతికిన వ్యక్తులు, మరణించిన వ్యక్తులు అవయవ దానం చేయడానికి ముఖ్యంగా అవయవ మార్పిడి సేవలను చేసేందుకు అనుమతులు లైసెన్సులు పొందిందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శివ పార్వతి, పలువురు వైద్యులు, నర్సులు, సిబ్బంది, అవయవ మార్పిడి నిపుణులు పాల్గొన్నారు...

## అయ్యప్ప స్వామి జ్యోతిపూజ

**పుత్తూరురూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** పుత్తూరు మున్సిపల్ పరిధిలోని చిన్నబ్బనాయుడు కండ్రిగగ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ఆవరణలో జ్యోతిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం వినాయకస్వామికి అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు చేశారు. అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామికి విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి పడికట్ల పూజ, జ్యోతిపైజ కార్యక్రమాలు నిర్వహించారు.

## 'ఉపాధి'లో రోజుకో అవినీతి బహిర్గతం

గుడిపాల, ఆగస్టు 13 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు పనులు లేకుండా ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళకుండా వుండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ(విబిజి రామ్‌జీ) పథకం గుడిపాల మండలంలో అభాసు పాలవుతుంది. గుడిపాల మండలంలో విబిజీ రామ్‌జీ పథకంలో రోజుకో అవినీతి వ్యవహారం బహిర్గతం అవుతుండటంతో ఉపాధి పనులకు వెళ్ళి కష్టపడి పని చేస్తున్న కూలీలకు తాము కూలీ పనులు చేస్తున్న పథకంలో ఇలాంటి అవినీతి జరుగుతుందా! అని ముక్కువ వేలు వేసుకుంటున్నారు. మండలంలో ఉపాధి హామీ పథకంలో కీలకపాత్ర పోషించే అధికారి ఈ అవినీతి అక్రమాలకు వెన్నుదన్నుగా నిలిచి వారి నుండి వాటాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు మిన్నంటుతున్నాయి. ఇటీవల మండల పరిధిలోని గట్రాళ్ళమిట్ట గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఉద్యోగుల పేరిట జాబ్ కార్డులు సిద్ధం చేసి వారి బ్యాంకు ఖాతాల్లోకి భారీగా నిధులు జమ చేసి నిధులు స్వాహా చేసినట్లు వార్తలు రావడంతో మండలంలో ఉపాధి పనుల్లో జరుగుతున్న అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో ఉపాధి నిధులు జమ అయ్యాయని తెలిసినప్పటికీ ఈ వ్యవహారంపై ఎంపిడిఓతో పాటు ఉపాధి అధికారి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ క్రమంలో మండల పరిధిలో ఉపాధి పథకంలో మరో భారీ అక్రమం వెలుగులోకి వచ్చింది. ఓ పోస్టల్ ఉద్యోగి పేరిట రికార్డులు సృష్టించి ఎలాంటి పనులు చేయకుండానే ఉపాధి పథకం బిల్లులను జమ చేసినట్లు తెలిసింది. మండల పరిధిలో ఉపాధి పనులను పర్యవేక్షిస్తున్న అధికారుల కనుసన్నుల్లో అర్హులైన కూలీలకు అందాల్సిన ఉపాధి నిధులు ప్రక్కదారి పడుతున్నట్లు తెలుస్తోంది. ఉపాధి పనుల అవినీతి అక్రమాల వ్యవహారంలో ఈ అధికారి అక్రమార్కులకు వెన్నుదన్నులు నిలుస్తుండటంతో మండలంలో ఈ పథకంలో మరిన్ని అక్రమాల జరుగడానికి ఆస్కారం లభిస్తుందని కష్టపడి ఉపాధి పనులు చేస్తున్న కూలీలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారించి ప్రక్కదారి పట్టిన ఉపాధి నిధులను రికవరీ చేయడంతో పాటు ఈ వ్యవహారంలో అక్రమార్కులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## మూడేళ్లుగా ఎంపీటీసీలకు జీతాలు అందని వైనం

పూతలపట్టు, ఆగస్టు 13 ప్రభాతవార్త

మూడేళ్లుగా ఎంపీటీసీ సభ్యులకు జీతాలు, గౌరవ వేతనాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం పనిచేస్తున్న తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన గౌరవ వేతనాలు సకాలంలో అందడం లేదని ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికీ మూడు సంవత్సరాలుగా బకాయిలు చెల్లించకపోవడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలను విడుదల చేయాలని, ఇకపై ప్రతి నెలా సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీలు డిమాండ్ చేస్తున్నారు.

## కేవీబీపురంలో రైతులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ

**– ఎమ్మెల్యే ఆదిమూలం**



**కేవీబీపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కేవీబీ పురం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారం రైతులకు నష్ట పరిహారం చెక్కులను ఎమ్మెల్యే ఆదిమూలం పంపిణీ చేశారు. కేవీబీ పురం మండలంలోని రాయల చెరువు గండితో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎట్టకేలకు భారీ ఊరట లభించింది. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ప్రత్యేక చొరవతో 497 మంది బాధిత రైతులకు మొత్తం రూ.1,09,13,000 నష్టపరిహారం ప్రభుత్వం మంజూరు చేసింది. మండల కేంద్రంలో జిల్లా అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే బాధిత రైతులకు మెగా చెక్కునఉ అందజేశారు. గత నవంబరులో రాయల చెరువుకు గండిపడడంతో ఓల్లూరు, పాతపాళెం, కలత్తూరు, పరిసర గ్రామాలు నీటమునిగి జలదిగ్బంధనానికి గురయ్యాయి. ఇళ్ళతో పాటు వ్యవసాయ భూములు నీటమునగడం, పశువులు మృత్యువాత పడడం, పొలాల్లో భారీగా ఇసుక మేటలు వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొన్ని ప్రాంతాల్లో పొలాల ఆనవాళ్లు సైతం కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఈ విపత్తు సమయంలో ఎమ్మెల్యే ఆదిమూలం జిల్లా అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య మండలపరిషత్ శాఖల అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం, నిత్యావసర సరకులు, వంట సామగ్రి, గ్యాస్ తదితర సహాయాన్ని అందించారు. అనంతరం పశుపోషక రైతులకు కూడా పరిహారం అందించారు. ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అన్నదాతకు చంద్రన్న ఆపన్న హస్తం ఎల్లవేళలా ఉంటుందన్నారు.. నియోజకవర్గ సీనియర్‌నాయకుడు రామాంజులనాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో రాయలచెరువు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచిందన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలను శిరసావహిస్తూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎమ్మెల్యే నిరంతరం పని చేస్తున్నారని అన్నారు. సమావేశంలో ఎంపీడీవో మాలతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డీఏవో ప్రసాదరావు, టీడీపీ నాయకులు ఏ.శివరావు, థామస్ యాదవ్, విజయ్‌కుమార్ నాయుడు, డా. పి.రమేష్, అవసరం సురేష్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, ఏవోఆర్ మురళీకృష్ణ, కుమార్, స్పందనరెడ్డి, ఏపీఎం ఇంద్రాణి, రవి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చెంగారెడ్డి, కార్యకర్తలు, బాధిత రైతులు పాల్గొన్నారు.

## రాస్ మహిళా జ్యోతి సంస్థ కార్యవర్గ సమావేశం

రేణిగుంట, ఆగస్టు 13 ప్రభాతవార్త

రేణిగుంట మండలం కరకంబాడి పంచాయితీ ఇందిరానగర్ రాస్ ఆఫీస్ నందు గురువారం రాస్ జనరల్ సెక్రెటరీ వెంకటరత్నం పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు పర్యవేక్షణలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. మహిళ సభ్యులందరికీ పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు. ప్రార్థన అనంతరం సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశానికి ట్రస్టీ మెంబర్స్ మస్తానమ్మ, నిత్య సుధ, సుజాత క్లస్టర్ లీడర్లు హాజరయ్యారు. సంఘాల పనితీరు, సంఘాల అభివృద్ధి తదితర ముఖ్యమైన విషయాల పై కూలంకుషంగా చర్చించారు. అంగన్వాడి కార్యాలయాలకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించాలని రాస్ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి చేశారు. రాస్ ఆధ్వర్యంలో హెల్త్ సెంటర్, వెటర్నరీ సేవల అభివృద్ధిపై విశదీకరించారు. భవిష్యత్తులో సంఘాల సభ్యులని పెంచుకోవడం ప్రధానమన్నారు. ఆసుపత్రి సదుపాయాలను అభివృద్ధి చేసుకోవడం, వెటర్నరీ క్యాంపు ఎక్కువగా నిర్వహించడం పిల్లల దత్తత కార్యక్రమాలను పెంచడం,రాస్ చేపట్టే వివిధ సేవలలో జె ఎస్ ఎస్ టైలరింగ్ శిక్షణ, ఆర్య వర్క్, బ్యూటీషియన్, జ్యూట్ బ్యాగ్స్ తదితర ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సభ్యులకు చేయూతగా రాస్ సంస్థ ఎప్పుడు ముందుంటుందని ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి, అన్బలగన్, రామానుజులు, రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ గంగమ్మ తల్లిజాతరను పండుగలా జరుపుకుందాం

**జాతరలో అల్లర్లు సృష్టిస్తే చర్యలు కఠినంగా చర్యలు : డీఎస్పీ**

రేణిగుంట ఆగస్టు 13 ప్రభాతవార్త

అమ్మలు గన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం రేణిగుంట శ్రీ గంగమ్మ తల్లి జాతర ఆగస్టు నెల 17వ తేదీ ప్రారంభమవుతున్న నేపథ్యంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సర్వజన సమావేశం గురువారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. సమావేశానికి తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో రవిచంద్ర, డీఎస్పీ శ్రీనివాసరావు, అర్బన్ సీఐ జయచంద్ర, అర్బన్ ఎస్సై శ్రీనివాసులు, రేణిగుంట పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ బాబు, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ డి పుష్పనాదం, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ చైర్మన్, శాశ్వత ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశం ఉద్దేశించి డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ చిత్తూరు నెల్లూరు తిరుపతి జిల్లాలలో జరిగే జాతరలలో రేణిగుంట శ్రీ గంగమ్మ తల్లి జాతర విశిష్ట స్థానం ఉందన్నారు. జాతరను ప్రశాంతంగా శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జాతరలో ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా వాహనాలను నిర్దిష్ట మార్గాల్లో ప్రయాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిరు వ్యాపారులు, ఆటో కారు టాక్సీ డ్రైవర్లు, వ్యాపారస్తులు జాతరకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తిరుపతి నుండి వచ్చే వాహనాలను వార్త కార్యాలయ క్రాస్ వద్ద, శ్రీకాళహస్తి కడప వైపు నుండి వచ్చే వాహనాలను రమణ విలాస్ సర్కిల్ నుండి దారి మరల్చు తున్నట్లు తెలిపారు. జాతర శాంతియుతంగా జరగడం కోసం రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు తో పాటు ప్రత్యేక పోలీసు బలగాలను రప్పిస్తున్నామని తెలిపారు. జాతర నందు ఎలాంటి గొడవలు, ఆకతాయిలా అల్లరలు, దొంగతనాలు జరగకుండా జిల్లా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అభ్యర్థించి డ్రోన్ కెమెరాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో చిరు వ్యాపారులు, పెద్ద వ్యాపారులు, అన్ని ఆటో, టాక్సీ డ్రైవర్ వర్కర్ల యూనియన్ల నాయకులు సభ్యులు పుర ప్రముఖులతోపాటు టిడిపి యువ నాయకులు ఎంజీ రెడ్డి, కమిటీ సభ్యులు జ్యోతి నారాయణ, వి ఆర్ రావణన్, సదాశివరెడ్డి, కన్నన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## ఆరోగ్యమైన బాల్యం - ఆరోగ్యమైన భవిష్యత్తు

రేణిగుంట ఆగస్టు 13 ప్రభాకవార్త



రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు గాజులమండ్యం ఉన్నత పాఠశాలలో గురువారం ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు బాలల ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్వైజర్ కామరాజు మాట్లాడుతూ.. బాలల్లో ఆరోగ్య సమస్యలను తొలి దశలోనే గుర్తించి, అవసరమైన వైద్యం అం దించడంతో పాటు తదుపరి చికిత్సకు పంపించడం జరుగుతుందని తెలిపారు. జన్మతః లోపాలు, పోషకాహార లోపాలు, చిన్ననాటి వ్యాధులు, ఎదుగుదలలో ఆలస్యం, వైకల్యాలను గుర్తించడంపై ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు.విద్యార్థులు ఆరోగ్య పరీక్షలకు సహకరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, చేతుల పరిశుభ్రత, వ్యాయామం, తగినంత నిద్ర వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని సూచించారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తిస్తే సకాలంలో చికిత్స అందించి పిల్లల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తును మెరుగుపరచవచ్చున్నారు. కార్యక్ర మంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సహకారం సర్వే పనులు వేగవంతం

సత్యవేడు, ఆగస్టు 13 ప్రభాతవార్త:



సత్యవేడు మండలం పరిధిలోని శ్రీసిటీ విస్తరణకు రైతుల నుంచి సంపూర్ణ సహకారం వస్తుండ డంతో భూ సేకరణ పనులు వేగవం తంగా సాగుతోంది. సత్య వేడు మండలం కొల్లడం రెవెన్యూ పరిధిలో సుమారు 35 ఎకరాల భూములు మాధన పాళెం గ్రామస్తుల అనుభవంలో ఉంది. ఈ భూము లకు సంబంధించి భూసేకరణ గాను ప్రభుత్వ నోటిఫికేషన్ కూడా ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా శ్రీసిటీ రావడంతో అనేక లబ్ధి పొందిన మాధనపాళెం గ్రామస్తులు శ్రీసిటీ విస్తరణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఆ మేరకు రికార్డులు ప్రకారం భూ సర్వే చేసుకుని పరిహారం త్వరగా ఇప్పించాలని మాధనపాళెం వాసులు సూళ్లూరుపేట ఆర్డీవో దేవేందర్‌రెడ్డిని అభ్యర్థించారు. దాంతో రెవెన్యూ సిబ్బంది భూములను రైతుల సమక్షంలో క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ వివరాలు ఆరా తీయడం జరుగుతోంది. కొల్లడం రెవెన్యూ లెక్కదాఖలు సర్వే నెం.221-3 మూడు నుంచి 309 వరకు ఉన్న భూములను సర్వే చేస్తున్నారు. రైతులు తమ వద్ద భూములకు సంబంధించి ఉన్న రికార్డులను అధికారులకు చూపించడం, అదే వేగంతో పొలాల సరిహద్దులు పరిశీలించుకుంటూ వస్తున్నారు. శ్రీసిటీ రావడంతో మాధనపాళెం గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోయిందని, ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న పూరిగుడిసెలు పూర్తిగా పెద్ద పెద్ద భవంతులుగా ఏర్పడడం, అదే సందర్భంలో కొత్తగా నిర్మించుకున్న ఇళ్ళను అద్దెకిస్తూ కొందరు బాగా లాభం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీసిటీ విస్తరణకు తమవంతు సహకారంగా, తమ ఆధీనంలోఉన్న 35 ఎకరాలను ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది. రైతుల సహకారంతో గురువారం నుంచి భూ సర్వే పనులు జోరుగా సాగుతోంది.

